

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 12 జనవరి 2026 పేజీలు 8



# చంద్రబాబు, రేవంత్‌వి చీకటి ఒప్పందాలు

### రాజకీయ అవసరాల కోసం రేవంత్ అమ్ముడుపోతున్నడు
### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
### మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** చంద్రబాబు రేవంత్ వి చీకటి ఒప్పంధాలు అని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై శ్రేణులకు దిశానిర్దేశం చేసి అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే ప్రజల శత్రువు అన్నారు. అభివృద్ధి కావాలనా.. అరాచకాలు కావాలనా ఆలోచన చేసుకోవాలన్నారు. మోసకారి కాంగ్రెస్ ను ఓడించండి.. అభివృద్ధి చేసే బి ఆర్ ఎస్ కు మద్దతివ్వండన్నారు. ఇదే మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సైనికుల స్లోగన్ కావాలన్నారు. 2014 కు ముందు ఏట్లున్నదో.. ఈ రెండేళ్ల కాగ్రెస్ పాలన అట్లనే ఉన్నదని తెలిపారు. అరాచకాలు, కబ్జాలు, బెదిరింపులు, అక్రమ కేసులు పెరిగాయన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయింద్రు అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల్లో హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారు.. మోసకారి కాంగ్రెస్ ను ఓడగొట్టాలనే ప్రజలు కంకణ బద్దులై ఉన్నారని పేర్కొన్నారు. సంక్రాతి కంటే ముందే పట్టణాల్లో పండుగ వాతావరణం మొదలైందన్నారు. కారు గుర్తు కనబడితే చాలు ఓటేసేందుకు అంతా సిద్దమంటున్నారు..కెసిఆర్ రుణం తీర్చుకోవాలనే తపన ప్రజల్లో కనబడుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కు మంచి ఫలితాలు వస్తాయన్నారు. చంద్రబాబు రేవంత్ వి చీకటి ఒప్పందాలు అని. . తమ రాజకీయ అవసరాల కొరకే అమ్ముడు పోతున్నాడని విమర్శించారు. కృష్ణా గోదారి జలాలను ఆంధ్రకు దోచిపెడుతున్నరన్నారని తెలిపారు. బణకచర్ల పేరుమార్చి.. నల్లమల్ల సాగర్ అంటున్నారు..దానికి ఏపేరు పెట్టినా జరిగేది తెలంగాణ నీళ్ల దోపిడే అన్నారు. చంద్రబాబు ను సంతృప్తి పరచడమే రేవంత్ లక్ష్యమన్నారు. రాజకీయ అవసరాల కొరకే మన నీళ్లను దోచి పెడుతున్నారన్నారు. మొదటి నుంచి కూడా తెలంగాణ కు జాతీయ పార్టీలే శత్రువులు అన్నారు. ఎట్టిపరిస్థితిలోనూ తెలంగాణ నీటి హక్కులను కాపాడుకుంటావన్నారు. కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలువస్తేతప్ప స్పందించరా..కేసీఆరే, కేటీఆర్ ల పైన ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది వాళ్లు కాదా అన్నారు. ఇష్టమొచ్చినట్లు పిచ్చి రాతలు రాయించినప్పుడు సోయిలేదా..ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు వస్తే బాదైతుందా అని దుయ్యబాట్టారు. ఐ ఏ ఎస్ ఐ పి ఎస్ అధికారులు మొదటి నుంచి ఆరోపణలపై చర్యలు తీసుకుంటే బాగుండేది. కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు వచ్చినాయని పై స్థాయి అధికారులు స్పంది స్తు న్నారన్నారు. కెసిఆర్ పాలనలో పదేండ్లు ఇటువంటి ఘటనలు జరిగిన యా..గాంధీ భవన్, సీఎం ఆఫీస్ నుంచి గోస్ట్ సైట్లు పనిచేస్తున్నయని చెప్పారు. వాటినుంచే ఇటువంటి వార్తలు వస్తున్నాయని. .ముందు వాటిని బంద్ పెట్టి అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. రాజకీయాల్లో విలువలు పాటించాలి.తప్పుడు రాతలు ఎవరిపై వచ్చినా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు సమావేశంలో నర్సింహా రెడ్డి, వైవి, నిమ్మల శ్రీనివాస్, ఆనంద్, బిక్షం, కిషోర్, అన్నపూర్ణ, బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబన్న సేవలు చిరస్మరణీయం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సామాజిక న్యాయం, ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన వీర యోధుడు వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి సాహితీ, జిల్లా అధికారులు, బీసీ సంఘం నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల భారీ రద్దీ



వార్త 2వ పేజీలో)

### లేబర్ కోడ్స్ రద్దుకై ఫిబ్రవరి 12న జాతీయ సమ్మె లో
## ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొనాలి



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల రద్దు కోసం ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సమ్మెలో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొనాలని టిఎస్ఆర్టిసి స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్‌రీజియన్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులహక్కులను తుంగలోతొక్కిందని అన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలుగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. బడా కార్పొరేంట్లకు పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంకుట్ర చేస్తుందన్నారు. రాష్ట్ర కోశాధికారి కేఎస్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షలు ఎం. రాంబాబు మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రైవేటీకరణ శర వేగంగా వెళుతుందన్నారు. ఆర్టీసీ లో రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలు చేపట్టాల్సింది పోయి ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు చేపట్టడం దుర్మార్గమన్నారు. ఆర్టీసీలో పరోక్షంగా లేబర్‌కోడ్ లని అమలు చేస్తున్నారని దీనిలో భాగంగానే కార్మిక సంఘాల కార్యాపలాపాలకు అనుమతిఇవ్వడం లేదన్నారు. లేబర్‌కోడ్ లు కార్పొరేట్ల కోసం ఎర్ర తీవచి వేస్తూ సంపద ఉత్పత్తిలో భాగమైన కార్మికుల హక్కుల మాత్రం కాలరాస్తున్నారని ఎద్దేవా చేశారు. (మిగతా వార్త 2వ పేజీలో)

# యాదాద్రిలో భక్తుల రద్దీ





**యాదగిరిగుట్ట,మేజర్ న్యూస్:**
సంక్రాంతి సెలవుల నేపథ్యంలో యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రానికి భక్తులు పోటెత్తారు. రాష్ట్రంలోని పలు జిల్లాలు, ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో యాద్రాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రసాదాల కొనుగోలు క్యూలైన్ల వద్ద భక్తులు బారులు తీరారు. కల్యాణ కట్ట, పుష్కరిణి, ఆలయ పరిసరాలు, యాత్రికుల వాహనాలతో పార్కింగ్ స్థలాలు కిక్కిరిసిపోయాయి.

**స్వామి సన్నిధిలో నీరాట ఉత్సవం..**

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం గోదాదేవి వ్రత పర్వములో నీరాట ఉత్సవాన్ని నిర్వహించారు. స్వామిఅమ్మవార్లను ప్రత్యేక అలంకరణలో తీర్చిదిద్ది తిరువీధి సేవోత్సవం జరిపారు అలంకార సేవలను భక్తజనులు తిలకించి, స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.

# ఘనంగా వడ్డే ఓబన్నజయంతి వేడుకలు

## పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, వడ్డే ఓబన్న సమాజ హితానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు పల్లపు బాలయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, డి వెంకటయ్య, బి మహేష్, ఎస్ స్వామి, ఎస్ మల్లయ్య, ఏ రాజు, కే రాజు, కే నరసింహ, ఎస్ మహేష్, డి భాను, పి నగేష్, ఏ శ్రీను, ఎస్ పోచయ్య, పి రవి, డి నరసింహ, ఎస్ శివ, కే ఆంజనేయులు, బి ఐలయ్య, ప్రదీప్ పాల్గొన్నారు..

# హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ





**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** సంక్రాంతికి వెళ్లే వాహనాలతో హైదరాబాద్-విజయవాడ హైవేపై రద్దీ కొనసాగుతోంది.పంతంగి టోల్ ప్లాజా వద్ద ఆదివారం వేకువజాము నుంచి రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ఏపీ వైపు వెళ్లే వాహనాలు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఎక్కువ టోల్ బూత్లను ఓపెన్ చేశారు. కార్లు, ఇతర వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు 70వేల వాహనాలు ఏపీ వైపువెళ్లాయని పంతంగి టోల్‌ప్లాజా సిబ్బంది తెలిపారు.సోమవారంరద్దీ మరింత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నామన్నారు.టోల్ ప్లాజా వద్ద వాహనాలకు ఫాస్టాగ్ స్కాన్ వేగంగా జరిగేలా ఏర్పాట్లు చేశారు. పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్ ప్లాజాల వద్ద పెట్రోలింగ్ వాహనం, క్రేన్, అంబులెన్స్ అందుబాటులో ఉంచారు. మరోవైపు హైదరాబాద్ నుంచి వస్తున్న వాహనాలతో ఏపీలోని నందిగామ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండటంతో వైజంక్షన్ వద్ద రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.

# బిఆర్ఎస్ అభివృద్ధి చిహ్నాల క్యాలెండర్ ఆవిష్కరణ..



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ అభివృద్ధి చిహ్నాలతో ప్రత్యేకంగా రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సూర్యపేటలో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి చిహ్నాలైన సూర్యాపేటకు మూసి మురికి నీళ్ల పీడ విరగడ చేసిన మిషన్ భగీరథ, సూర్యాపేట ను కరువు నుండి శాశ్వత విముక్తి చేసి లక్ష జనహారతి పలికిన గోదావరి జలాలు, ప్రశాంతతీరం పట్టణానికి పచ్చని హారమైన సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్, ఆటలతోపాటు ఆరోగ్యం ఆనందం కొరకువార్డుకో పార్కు, ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం ఉండేలా నిర్మించిన జిల్లా పరిపాలనభవనం కలెక్టర్ ఆఫీస్.. శాంతి భద్రతలకు భరోసాగా నిలిచేలా ఎస్పీ ఆఫీసు, పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండే విధంగా సూర్యాపేట ఒడిలో మెడికల్ కాలేజీ. పేదలకు ఆరోగ్య భాగ్యంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు విశాలమైన రోడ్లు.. సెంట్రల్ లైటింగ్ చిహ్నాలతో ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్ను బిఆర్ఎస్ శ్రేణులు ఆవిష్కరించారు.

# చైనా మంజా విక్రయిస్తున్న ఆరుగురిపై కేసు నమోదు



**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** పట్టణంలో చైనా మాంజా విక్రయిస్తున్న ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు.చైనా మాంజా విక్రాలపై సూర్యాపేట పట్టణ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా సూర్యాపేట పట్టణంలో అక్రమంగా అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులను గుర్తించడం జరిగిందని ఆరుగురుపై ఆరు కేసులు నమోదు చేశామని వెల్లడించారు. సూర్యాపేట పట్టణ ఎస్ఐలు శివతేజ్, మహేందర్ నాథ్, ఏడుకొండలు ఆధ్వర్యంలో టీమ్స్ ఏర్పాటు చేసి దాడులు నిర్వహించామన్నారు. చైనా మాంజా విక్రయించిన కొనుగోలు చేసిన నేరమని ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చైనా మాంజా ఉపయోగించడం వల్ల సీసపుదారం ప్రయాణికులకు తగలడం, పక్షులకు తగడం వల్ల ప్రాణాపాయాలు సంభవిస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ఎవరు కూడా పిల్లలకు ఈ చైనా మాంజాను కొనివ్వకూడదని సూచించారు.

## లేబర్ కోడ్స్ రద్దుకై ఫిబ్రవరి 12న జాతీయ సమ్మె లో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొనాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులందరూ సంస్థ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జరిగే జాతీయ సమ్మె కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రీజి యన్ అధ్యక్ష,కార్యదర్శులు కందుల.నరసింహ, బత్తుల సుధాకర్,కృష్ణయ్య, రాములు,నర్సింహాయ్య, శ్రీనివాస్ రెడ్డి, రవి, బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద లింగారెడ్డికి నివాళులు



**హాలియా, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం, హాలియ మున్సిపాలిటీ పరిధి నందు.బట్టుగూడెం వాస్తవ్యులు అయినటువంటి మాజీ సర్పంచ్ చామకూరి పెద్ద లింగారెడ్డి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించిన బుసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ఈ కార్యక్ర మం లో పంగవానికుంట ఉప సర్పంచ్ వంగాల భాస్కర్ రెడ్డి, శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథగుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కొత్తపల్లి ఫ్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి,మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,షేక్ ముస్తాఫ, చామల మధుసూదన్ రెడ్డి,గాలి లింగారెడ్డి,బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, అనుముల కోటేష్,షేక్ అబ్దుల్ కరీం మరియు బట్టుగూడెం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కొత్త కమిటీ ఆదివారం నాడు నాటపల్లి మండల అధ్యక్షుడు దంతూరి సతీష్ గౌడ్. కార్యదర్శి దుబ్బ కృష్ణ. కోశాధికారిగా నీడిబోటి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా గౌరీదేవి నరసింహ. సలహాదారు ముంత వెంకన్న, మాజీ అధ్యక్షుడు కన్నబోయిన నరసింహ, సోమ వెంకటరెడ్డి, చెరుకుపల్లి సూర్య కార్యవర్గం ఎన్నికయ్యారు.ార్యక్రమంలో గిరి,భాష,వెంకన్న, శ్రీను పాల్గొన్నారు

## కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టాలి

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** మోడీ ప్రభుత్యం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి, 2025 పేరుతో 197 బిల్లును తెచ్చారని ఈ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండంగా తయారు అవుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు ఆదివారం హుజూర్నగర్ అమరవీరుల స్మారక భవనంలో తుమ్మకొమ్మ యోనా అధ్యక్షతన జరిగిన టౌన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లా డారు. బిజెపి ప్రఅబశ్రీశ్రీభుత్వం తెచ్చిన వీబీ రాంజీ కొత్త బిల్లు ఉపాధిని హరించేదిగా కొద్ది మేరకు ఉన్న ఉపాధి అవకాశాలు కూడా లేకుండా పోతవని అందుకే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టటమే ఉండాలని ,2025 బిల్లు వద్దే వద్దని ఈ బిల్లుకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేదలు ఆందోళను చేపట్టాలని, బిల్లు కాగితాలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీలం, శీను,ెంపాకుల మురళి, తురక వీరయ్య,చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, జిఎంపిఎస్ జిల్లా నాయకుడు పాశశీ వెంకటనారాయణ, పట్టణ కమిటీ సభ్యులు శీలం వెంకన్న, పాశం వీరబాబు,మీసాల వీరబాబు,పంగా వెంకటి, దుగ్గి వేణు,ఇంటి తిరపయ్య, చింతకాయల మల్లయ్య,గోవిందు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**చింతపల్లి, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని సర్పంచ్ స్రవంతి రమేష్ అన్నారు.గ్రామాభివృద్ధి దిశగా మొదటి అడుగు వేసిన హొమంతాలపల్లి సర్పంచ్ వంగాల. స్రవంతి రమేష్ గ్రామ పంచాయతీలో పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ లక్ష్మీ పెరుమాళ్ స్వామి ఆలయం వద్ద భారీగా కంపచెట్లు పెరగడంతో వాటిని తొలగింపుతో మొదటి గ్రామ అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. పల్లె ప్రగతిలో భాగంగా డోజర్, జేసీబీతో కంపచెట్ల తొలగింపు కార్యక్రమాన్ని కొబ్బరికాయలు కొట్టి సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ ప్రారంభించారు.ఉప సర్పంచ్ ముదిగొండ .మంజుల అలువాల్, గ్రామ పాలకవర్గం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హొమంతాలపల్లి గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, 24 గంటల విద్యుత్ తదితర కార్యక్రమాలపై దృష్టి సారించనున్నామని తెలిపారు. ఏమైనా గ్రామంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. గ్రామ ప్రజల సహకారంతో అన్ని రంగాలలో ముందుకు వెళ్లి గ్రామాభివృద్ధికి మా పాలకవర్గం అంతా కలిసికట్టుగా కృషి



చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు ఇంద్రకంటి. గోవర్ధన చారి, మోడమోని .వెంకటమ్మ, ముదిగొండ ప్రశాంత్, సిగ లాలయ్య, ముదిగొండ ప్రభాకర్, అర్ధం యాదయ్య, జబ్బు మధు, శ్రీశైలం, శ్రీకాంత్, ముదిగొండ రాఘవేంద్రర్, జబ్బు నాగార్జున్, అనిల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో వచ్చే నీటి సమస్యను అధికమించడానికి ముందస్తు చర్యలు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని చిన్న నారాయణపురం గ్రామంలో వేసవికాలంలో నీటి సమస్య ఉండడంతో ముందుగా జరగబోయే ఆలోచన దృక్పథంతో గ్రామ సర్పంచ్ మెరుగు అనిత సత్తయ్య యాదవ్, తన సొంత ఖర్చులతో జెసిబి సాయంతో పైప్ లైన్ పైప్ లైన్లు ఏర్పాటుచేసి గ్రామంలో ఉన్న నీటి సమస్యలు తీర్చడంతో ఆ గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని పారిశుధ్యం, మరియు మురుగు కాల్వ వంటి సమస్యలను గ్రామంలోని వార్డు సభ్యులకు పరిష్కరించి, పరిష్కారం చూపుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తరాల సుమలత, గ్రామ కారోబార్ చొప్పరిరవి, వార్డ్ మెంబర్స్ బొబ్బలి సైదులు, వంగూరు నాగేష్, పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కూడార్రై ఉత్సవము



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవాలయం నందు ఆదివారము భక్తిశ్రద్ధలతో కూడార్రై ఉత్సవము వైభవముగా జరిగింది. భక్తుల గోత్రనామాలతో ప్రాతః కాలార్చన, సహస్ర నామాలు,గోదా, రామానుజ అష్టోత్తరాలు జరిగాయి.తిరుప్పావై సేవాకాలాన్ని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. పల్లకిలోగోదా అమ్మవారు వేంచేసి దేవాలయ ప్రదక్షిణం కావించారు. మహామండపంలోని భద్రపీఠంపై అధిష్టింపజేసి శ్రీస్వామి అమ్మవార్లకు పూజలు జరిపారు. అనంతరం నీరాజనం,మంత్రపుష్పం చేసి 108 పాయసం గిన్నెలతోనివేదన చేశారు. మహిళలు పెద్ద ఎత్తున హారతులతో తరలివచ్చారు. కార్యక్రమములో ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు, ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి,అర్చకులు, స్థానా చార్యులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ..

నూతనకల్,మేజర్ న్యూస్:



మండల పరిధిలోని మాచినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన వెంకన్న మాతృమూర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వీరబోయిన అనసూర్య ఇటీవల మృతి చెందగా ఆదివారం మృతురాలి చిత్రపటా నికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ప్రమర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్,దిర్శనపల్లి సర్పంచ్ పాండవుల లింగన్న,తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు కట్ట మల్లారెడ్డి,కృష్ణ ప్రశాంత్,ఉప్పల పాపయ్య, గుగులోతు రవి,రామచంద్రు, బానోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలలలో అన్ని తానైన గండూరి కృపాకర్



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** ప్రజలకు ఏ ఆపదొచ్చిన ముందుండి అన్ని తానే నిలిచే ప్రజానాయకుడు గండూరి కృపాకర్. శనివారం కృష్ణానగర్ కాలనీ లో అద్దె ఇంటిలో ఉంటున్న ఆర్యవైశ్య సంతతికి చెందిన చెన్నూరు వెంకటేశ్వర్లు గుండెపోటుతో మరణిం చడంతో ఇంటి యజమాని దహన సంస్కారాలకు అనుమతి ఇవ్వక పోవడం తో బంధువులు,మిత్రులు గండూరి కృపాకర్ ను సంప్రదించగా ఆయన తన వార్డు ప్రజలకు ఉచితంగా ఏర్పాటుచేసిన తన వాటర్ ప్లాంట్ లో ఆశ్రయం ఇచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ం స్వయంగా పాడే మోసి దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు ముందుండి తమ సేవలను అందించారు. ఎన్ని కల సమయంలోనే ప్రజలను ఉపయోగించుకునే రాజకీయ నాయకులకు భిన్నం గా గత పది సంవత్సరాలుగా రాజకీయాలకు అతితంగా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ ముందు వరుసలో నిల్చున్నారు. నిజమైన ప్రజా నాయకుడు గండూరి కృపాకర్ అంటూ కొనియాడుతున్నారు. వీరు కులమతా లకతీతంగా ఏ పండుగలు జరిగిన, ఏవరికీ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి తన సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మరణించిన వారినీ స్మశాన వాటికకు తీసుకపోవడానికి ఉచితంగా వైకుంఠ రథలు ఏర్పాటు చేసినట్టుగానే సూర్యాపేటలో అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా మరణించినట్లయితే దాన సంస్కారాలు చేసుకోనే విధంగా ప్రభుత్వం వైకుంఠ భవనాలు నిర్మించాలని కోరారు.

## రంగశాయి రెడ్డి సేవలు మరవలేనివి



**నిడమనూరు, మేజర్ న్యూస్:** యడవెల్లి రంగశాయి రెడ్డి సేవలు మరవలేనివని నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం నిడమనూరు మండల పరిధిలోని తుమ్మడం గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు యడవల్లి రంగశాయి రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రంగ సాయి రెడ్డి సేవలను, జ్ఞాపకాలను గురు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మేరెడ్డి వెంకట్రాహుల్, ఉన్నం సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, కొండేటి మల్లయ్య, ఏ జి పి,వి వీరయ్య, నిడమనూరు సర్పంచ్ సంధ్యా శ్రీనివాస్, మేరెడ్డి కృష్ణ వివేక్ రెడ్డి, నందికొండ రామేశ్వరి పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**మండల పరిధి పంతంగి గ్రామనికి చెందిన ముప్పిడి సత్తయ్య గౌడ్ శనివారం మరణించారు.ఈ విషయంను గ్రామ 9వ వార్డు సభ్యులు గాడుదుల శ్వేత-ప్రవీణ్ వారి కుటుంబాన్ని పరామర్శించి,50కిలోల బియ్యం సంచిని ఆదివారం అందజేశారు.కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సదానందం,వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి, కాలనీవాసులు లింగస్వామి,నవీన్, శేఖర్, జగన్, నాగేందర్,బోయ దానయ్య పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి పట్టణ ఎస్సైగా విష్ణు




**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లిఎస్సైగా పందిరి విష్ణు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై క్రాంతి కుమార్ పై పలు ఆరోపణలు రావడంతో ఆయన ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో అటాచ్ చేశారు. పందిరివిష్ణుహైదరాబాదునుండి బదిలీ పై నార్కట్ పల్లి ఎస్సైగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని రోటిగడ్డ తండా సర్పంచ్ నేనావత్ .రాజు అన్నారు.కాల్వపల్లి గ్రామం శ్రీ రాము దాదా దేవాలయం సర్పంచ్ రాజు నాయక్ దర్శనం చేసుకున్నారు. యూత్ ప్రెసిడెంట్ ఇస్లావత్. వెంకటేష్ నాయక్, నేనావత్ .నరేష్ నాయక్ ,రోటిగడ్డ తండా నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# జీపు జాతలను జయప్రదం చేయాలి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఆదివారం చెరుకుపెద్దు లు అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతూ... సిఐటియు, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలోజరిగే జీపుజాతలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్స్, వి బి జి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సంస్కరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కార్మికులకి రైతులకి ప్రజలకి పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని, ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు అందజేస్తుందన్నారు. చివరకు ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు కట్టబెట్టింది అని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను అమలు విద్యుత్ సంస్కరణ చట్టం విత్తన బిల్లు విబిజీ రామ్ జీ చట్టం భీమా రంగంలోని 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చిందని వారు ఆందోళన చెందారు. అణు రంగంలోకి ప్రవేటు కంపెనీలకు అనుమతిస్తూ చట్టం చేయడం దుర్మార్గమని వారన్నారు. వీటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు,రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు భాగస్వాములై దశల వారీగా జరిగే ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున కార్మికులు,రైతు, కూలీలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కమిటీ సభ్యులు జాల యాదమ్మ,కుమ్మరి శంకర్,దండు రవి ఆమన గంటి ఐలయ్య,బోల్లెద్దు సైదులు, కట్ట రామచంద్రం, పాల్గొన్నారు.

## శుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పరిసరాల శుభ్రతతో పాటు, వ్యక్తిగత శుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధులు ధరిచేరవని కాట్రేవు గ్రామసర్పంచ్ బోయ మహేంద్రమణి తెలిపారు. మండలంలోని కాట్రేవు గ్రామపంచాయతీలో ఆమె రైతులు, ప్రయాణికులు, పాదచారులు ఇబ్బంది పడుతున్న సమస్య గుర్తించి గ్రామసభలో తీర్మానం చేసి కాట్రేవు నుండి గొల్లగూడెం సుమారు 600మీ. మట్టి పోయించి దారి సుగమం చేయించారు. గ్రామంలో దారి వెంట ఉన్న పిచ్చి మొక్కలను, గడ్డిని దోమలకు, ఈగలకు నివాసులు కాకుండా ప్రజల ఆరోగ్య కోసం డోజార్, గ్రాస్ కట్టర్ సహాయంతో సిబ్బందితో శుభ్రం చేయించారు. పరిసరాల శుభ్రతలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంక్ ను మురుగునీటిని, పెరుకపోయిన చెత్తను బురదను బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయించారు. ఆరోగ్య సమస్యలు తలేత్తకుండా చూడడంమే ధ్యేయమని ఆమె పేర్కొన్నారు.

## గాయం శ్యాంసుందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అక్కినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాయం శ్యామసుందర్ రెడ్డి తండ్రి గాయం సత్యనారాయణ రెడ్డి ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలుకు గాయమై శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, జాల సైదులు యాదవ్, పుల్లెంల అచ్చాలు, పాల్గొన్నారు.

## నాగరాజు కుటుంబానికి ఆసరా



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండలంలోని అంజనపల్లి గ్రామానికి ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన పోకల నాగరాజు కుటుంబానికి చదువుకున్న స్నేహితులు ఆదివారం నాడు 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతో కలిసి చదువుకున్న పోకల నాగరాజు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ఆపదలో స్నేహమే కడవరకు నిలబడుతుంద అన్నారు. నాగరాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ప్రతి స్నేహితునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవిరేండ్ల జానయ్య,గ్యార నాగయ్య,పడిశల సైదులు, నరసరాజు,సకినాల సత్యనారాయణ,రవీందర్ తదితరులు ఉన్నారు.

## గుట్ట పట్టణంలో డిటిడిసి కొరియర్ కార్యాలయం ప్రారంభం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన డిటిడిసి నూతన కొరియర్ కార్యాలయాన్ని లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక కొరియర్, లాజిస్టిక్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల వ్యాపారులు, యువత, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా స్థానిక వ్యాపారాలు విస్తరించేందుకు, ఆన్‌లైన్ వాణిజ్యానికి ఈ సేవలు దోహదపడతాయని తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంఅభివృద్ధి దిశగామరిన్ని సేవా సంస్థలు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిటిడిసి ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్న మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



**రాజపేట,మేజర్ న్యూస్:** మండలంలోని కుర్రారం చిన్న మేడారం గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క-సారాలమ్మ జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క--సారాలమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. జాతరను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రభుత్వం తరపున జాతర నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడతామని హామీ ఇచ్చారు. జాతరకు సంబంధించి వాల్ పోస్టర్లు, బ్రోచర్ల ప్రచురణ కర్త చెల్మెడి రేవతి వెంకటేష్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి సర్పంచ్ సంపత్, కుర్రారం సర్పంచ్ భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజవర్గం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయతీ కి చెందిన భారత రాష్ట్ర సమితి మైనార్టీ నాయకుడు షేక్ ఇమామ్ అలీ -ముంతాజ్ బేగం దంపతుల ప్రథమ పుత్రుడు షేక్ సలీం -జాస్మిన్ వివాహం ఈనెల 9న జరిగింది. ఆదివారం వరుని స్వగృహం లో నిర్వహించిన వలిమా కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత నల్లమోతు సిద్ధార్థ నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, ఎంపీపీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, తోపుచర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ నన్నేబోయిన పార్వతమ్మ రమేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి, మహమ్మద్ జానిమియా, షేక్ రసూల్, కట్టా అనంతరెడ్డి, ఎరెడ్ల అంజిరెడ్డి, తంగేళ్ల సీతారాం రెడ్డి, చింతమల్ల ఆనంద్ కుమార్, వల్లపుదాసు సతీష్, షేక్ రహీం, బొజ్జ శ్రీనివాస్, వల్లపు దాస్ రవి, వేముల కాశయ్య, వేముల బక్కయ్య, వల్లపు వీరన్న, ఒంటెద్దు సైదిరెడ్డి, వల్లెపు శ్రీనివాస్, గున్ రెడ్డి మాధవరెడ్డి, షేక్ ఆసిఫ్, షేక్ అబ్జల్, షేక్ రసూల్, షేక్ అఫ్జల్, షేక్ జావీద్, షేక్ నజీర్ షేక్ జానీ మియా, షేక్ అంజాద్, షేక్ రఫీ షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు

## కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం,మురిపిరాల గ్రామానికి చెందిన శ్రీను కిడ్నీ సంబంధిత వ్యాధి తో తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పందించారు. బీర్ల అయిలయ్య వీరి ప్రేరణతో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనుకు డయాలిసిస్ చికిత్స కోసం రూ. 50,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయం వల్ల బాధిత కుటుంబానికి కొంత ఉపశమనం కలుగుతుందని,అలాగే రాష్ట్ర మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలిపి శ్రీనుకు మరో అదనంగా రూ. 1,00,000/- ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బీర్ల అయిలయ్య మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఇలాంటి సహాయాలు అందించడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అసత్య ఆరోపణలు అత్యంత బాధాకరం

**మునుగోడు,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం అత్యంత బాధాకరం అని రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద వస్తున్న అసత్య ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మంత్రి పదవిని సైతం త్యాగం చేసి తెలంగాణ రావడంలో కీలకపాత్ర పోషించి, నాడు తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడడానికి కారుకులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కొన్ని టీవీ ఛానల్ లో పత్రికలు కొన్ని రాజకీయ పార్టీ నాయకుల అండతో చేస్తున్న విష ప్రచారంపై తీవ్రంగా మండి పడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పేద ప్రజలకు అండగా ఉంటూ ఎంతో మందిని విద్యార్థులను చదివిస్తూ , ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవలను అందిస్తూ, నిత్యం ప్రజలలో ఉండే వ్యక్తిని కించపరిచే విధంగా ప్రచారం చేస్తున్న కొన్ని ఛానల్లను తెలంగాణ రాష్ట్రం నుంచి బహిష్కరించాలని వాటి ప్రసారాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉన్నత చదువులు చదివి జిల్లా కలక్టర్లుగా పనిచేస్తున్న మహిళల మీద కూడా ఇలాంటి విష ప్రచారాలు చేస్తుంటే , ఇక సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి అని వీటిపై సమగ్ర విచారణ జరిపి అసత్య ప్రచారం చేస్తున్న టీవీ చానళ్లు, పత్రికలను వాటి ప్రసారాలను నిలిపివేయాలని కోరారు.



# ఘనంగా నేరడలో కూడార్రై ఉత్సవం



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల మండలం నేరడ గ్రామంలో శ్రీ ఆండాళ్ శ్రీ అల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 45వ మార్గాలి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం కూడార్రై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 108 గంగాలములతో పాలు, పంచదార, సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పాయసాని ఆరగింపు చేసి భక్తులకు ప్రసాదమును వితరణ చేశారు. తిరుప్పావై ద్రావిడ ప్రబంధమును సామూహికంగా పారాయణం గావించి పెరుమాండ్లకు మంగళా శాసనాలు చేశారు.గ్రామ వాస్తవ్యులు పాశం రామ్ రెడ్డి స్వరూప దంపతులు దేవాల నిత్య పూజ శాశ్వత నిధికి 50వేల రూపాయలు విరాళం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాపని జనార్ధన్, పిల్లలమరీ లక్ష్మయ్య ,ముషం శ్రీనివాస్,ఆనందం కృష్ణయ్య ,చెరుపెల్లి గోవర్ధన్ ,గంజి గణేష్,కర్నాటి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దిన పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల జగదీశ్వర్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల మన్నన పొందుతుందన్నారు. పత్రికలు ప్రజల మనోభావాలను, ఆకాంక్షలను ,ఆశయాలను ,ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉన్న పత్రికలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమములో సూర్య దిన పత్రిక మండల రిపోర్టర్ కొప్పు రామకృష్ణ గౌడ్, టిఆర్ఎస్ మాజీ వైస్ జెడ్పిటి చైర్మన్ వెంకటనారాయణ గౌడ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపేది శ్రీనివాస్ గౌడ్ దొండపాటి అప్పిరెడ్డి ఆరిబండి సురేష్ బాబు, నాగ గండ్ల శ్రీధర్, సోమేశ్వర్, దొండపాటి అప్పిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడుఅరిబండి సురేష్ బాబు, గుర్రం మార్కండేయులు, చెన్నబోయిన సైదులు, కొణతం లచ్చిరెడ్డి, పచ్చిపాల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అసమర్థను కప్పి పుచ్చుకోవడానికే ప్రతిపక్షాలపై విమర్శలు



**కోదాడ,మేజర్ న్యూస్:** చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ పేరు మీద కోదాడ చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో నివసించే 372 పేద కుటుంబాలకు గత 15 రోజుల క్రితం నోటీసులు వచ్చిన విషయం లో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై విమర్శలకు దిగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. నోటీసులు వచ్చి 15 రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకుండా భయభ్రాంతులకు గురవుతూ, ఆందోళన చెందుతున్న బాధిత కుటుంబాలను కనీసం పరామర్శించడానికి సమయం లేనట్టుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీగా బాధ్యతాయుతంగా మేము స్పందిస్తే కానీ మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఒక ప్రతిపక్ష పార్టీగా ప్రజలకి అండగా ఉండాలని ఉద్దేశంతో వారిలో భరోసా నింపాలని ఆ కుటుంబాలను స్వయంగా కలిసి ధైర్యాన్నిస్తుంటే మా మీద స్థానిక ఎమ్మెల్యే విమర్శలు దిగడం ఏమిటని ప్రశ్నించారు. కోర్టు నుండి నోటీసులు వస్తే అదేదో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్లు చెప్పడం పద్ధతి కాదన్నారు.

## సంక్రాంతి కానుక కిట్టు ప్రారంభం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని కొండమడుగు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సుర్వి రామచందర్ గౌడ్ జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అందజేయనున్న సంక్రాంతి పండుగ నిత్యవసర వస్తువుల కిట్టును ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపజేయించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వేణు గౌడ్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామంలోని ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగకు వంటకాలకు అవసరమయ్యే 7 రకాల తో కూడిన తిను పదార్థాల, కిరాణా సామాగ్రి కిట్టును కానుకగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందిన వార్డు సభ్యులు,మర్యాద పూర్వకంగా సుర్వి వేణు గౌడ్ అధ్యర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి గారినీ,భువనగిరి ఎమ్మెల్యేని భువనగిరి పరమేష్,దూసరి మహేష్ గౌడ్ మీసాల నరసింహ, రాక్ బాబు లు కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్ల కరుణాకర్,వనందస్ సాయి ,చినగల్ల రాము ,తుమ్మల భాను,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నాగారం, మేజర్ న్యూస్:** తుంగతుర్తి శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందుల సామేలు చేయుతతో శాంతినగర్ గ్రామానికి మంజూరైన రూ.1,21,000 సిఎంఆర్ఎఫ్ చెక్ లను,పార్టీలకు అతీతంగా లబ్ధిదారులు షేక్ హుస్సేన్ రూ. 60,000,పొదిల ఉపేందర్ రూ.22000 ,నాగుల్ మీరా రూ.26000 ,యాకుబ్ వలి రూ.15000కు శాంతినగర్ గ్రామ సర్పంచ్, నాగారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షాహినయాకుబ్ వలి ఆదివారం శాంతినగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో అందజేశారు.ఈ కార్యక్రమం లో,ఉప సర్పంచ్ మల్లయ్య,మండల మైనారిటీ అధ్యక్షులు సైదులు,వార్డు మెంబర్లు సయ్యద్,ఉమారాణి,కాలియ అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అక్బర్ షేక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాను, చిప్పలపల్లి శేఖర్,మాజి వార్డు మెంబర్ సైదులు, చందా,ముక్కసాబ్, నాగుల్ మీరా,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాష ,నాగారం మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ అక్బర్ గ్రామస్తులు సత్తయ్య, యాదగిరి, వలి, హుస్సేన్, బడేసాబ్,జలెందర్,జాని,యాకుబ్,కాసీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కూడార్రై మహోత్సవం



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కూడార్రై మహోత్సవం కనుల పండుగగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా దేవాలయ అర్చకులు శ్రీకృష్ణ, గోదా అష్టోత్తర పూజ తదనంతరం తిరుప్పావై సేవా కాలం నిర్వహించి 108 గంగాల గిన్నెలో పాయసం నివేదన చేశారు. గోదా అమ్మవారు శ్రీకృష్ణుల వారికి నివేదన చేసిన కూడార్రై మహోత్సవం నకు గుర్తుగా పాయసం నివేదన ఈ విధంగా వైష్ణవ క్షేత్రాలలో ఈ ధనుర్మాసంలో ఉత్సవంగా నిర్వహిస్తారు. నీరాజన మంత్రపుష్పాల అనంతరం వచ్చిన భక్తులకు కూడార్రై ప్రసాదం అమ్మవారి గాజులు కుంకుమ అందజేశారు.జనవరి 14న శ్రీ గోదా రంగనాధుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలియజేశారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ముడుంబా విష్ణువర్ధనాచార్య, పురోహితులు మహంకాళి రాకేష్ శర్మ,నందుల లక్ష్మినరసింహశాస్త్రి, కన్నెబోయిన సింగరయ్య, హరిహర భజన మండలి మహిళా కార్యకర్తలు అనిత, కోటేశ్వరమ్మ, లింగేశ్వరీ, నాగమణి, అరుణ, పూజిత, వనజ పాల్గొన్నారు.

## క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**మర్రిగూడ , మేజర్ న్యూస్:** యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ గుడి పక్కన క్రికెట్ మైదానంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 ను, ఆదివారం గ్రామసర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ, ఆరు టీంలతో జనవరి 11 నుండి 16 వరకు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు, మొదటి బహుమతిగా 25000 రూపాయలు, ద్వితీయ బహుమతి 15000 రూపాయలు, తృతీయ బహుమతిగా 10,000 రూపాయల బహుమతులతో, పాటు టోర్నీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, ప్రత్యేకమైనటువంటి బహుమతులను ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమనికి ఆర్గనైజర్లు గా గ్రామ యువత, వార్డ్ నెంబర్లు, బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

# ఖమ్మం సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**చింతలపాలెం, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలు ఈ నెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షలాది మందితో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఆదివారం చింతలపాలెం మండల కేంద్రంలో జరిగిన మేళ్లచెరువు-చింతలపాలెం మండలాల సిపిఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ సాయుధ పోరాటం, భూమి--భుక్తి కోసం జరిగిన ఉద్యమాల్లో సిపిఐ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.ఖమ్మం డిగ్రీ కళాశాల గ్రౌండ్లో జరిగే ఈ బహిరంగ సభకు దేశ నలుమూలల నుంచి కార్యకర్తలు, నాయకులు, విదేశీ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు హాజరవుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశ్వరి, కోటమ్మ, చింతలపాలెం



మేళ్లచెరువు మండలాల కార్యదర్శులు చింతిరాల రవి,గొంగరెడ్డి భద్రారెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి గంధం మంగయ్య, జియాలుద్దీన్, భీమిశెట్టి పద్మ, తోకల సైదులు, భీమిశెట్టి సత్యనారాయణ, గంధం కొండ, దొంగల అంకరాజు, చిలక యేసు, రామారావు,కృష్ణ, రామాంజి, రాకేష్, రామారావు పాల్గొన్నారు.

## పెండెం రవీందర్ నేత మృతికి నివాళులు



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ నేత మృతి చెందడంతో ఆయన మృతదేహానికి, తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి,గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం తో కలిసి నివాళులర్పించారు.దహన సంస్కారాల్లో పాల్గొని పాడెను మోశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి ,మాజీ సర్పంచ్ పడాల చంద్రం,డొంకెన రాజు గౌడ్, ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,పడాల శ్రీనివాస్, సోమల కరుణాకర్,కోట విజయ్,బోయిన అరవింద్, బండారి రవి,తరుణ్ శ్రీహరి, గ్రామస్తులు, మహిళలు బంధువులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా కూడార్రై మహోత్సవం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో 108 ఇత్తడి గంగాలములతో కూడార్రై మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎమ్ పి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,ౖా.శ్రీనివాసచార్యులు,రంగా చార్యులు, అరుణ్ కుమార్ దేశముఖ్,గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు,ఇనుప కుతికల నరసింహమూర్తి, యరగాని గురవయ్య, యరగాని భిక్షం, యరగాని రామస్వామిగౌడ్,మట్టపల్లి సైదులు, ఆంజనేయులు,సర్వయ్య,శ్రీధర్, లింగయ్య,నరేష్,లక్ష్మి, పుష్పలత, అనసూర్యమ్మ,నాగమణి, పద్మ, సత్యవతి,వార్డ్ మెంబర్లు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**తుంగతుర్తి, మేజర్ న్యూస్:**



అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు పులుసు యాదగిరి గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో మండల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గౌడ సర్పంచులు, వార్డు మెంబర్లకు నిర్వహించిన ఆత్మీయ సన్మానంలో పాల్గొని మాట్లాడారు. గౌడ కులస్తులంతా ఐక్యంగా ఉండి సంఘటితం కావాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తునికి సాయిలు గౌడ్, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, మాజీ రామాలయ కమిటీ చైర్మన్ పులుసువెంకటనారాయణ గౌడ్, మాజీ గ్రంథలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య గౌడ్, గుండగాని అంజయ్య గౌడ్, మద్దెల నర్సయ్య గౌడ్, చిర్ర నరేష్ గౌడ్, గుండగాని శ్రీనివాస్ గౌడ్, గుండగాని వీరయ్య గౌడ్, పాలకుర్తి వీరయ్య గౌడ్, కట్ల మల్లయ్య గౌడ్, బత్తుల జలేందర్ గౌడ్, గడ్డం సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్, ఉప సర్పంచ్ పొదిల యాదగిరి గౌడ్, వివిధ గ్రామాల వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం..



నూతనకల్,మేజర్ న్యూస్ః సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం లాంటిదని తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన కుంట జయమ్మ అనారోగ్యానికి గురికావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ.60000 చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సైరెడ్డి సుధీర్ రెడ్డి, పాల్వాయి రవీందర్,చూడి విజయరెడ్డి,గంగాధరి నాగరాజు, సైరెడ్డి ఆదిరెడ్డి,యనగందుల యాదగిరి,తీపి రెడ్డి లింగారెడ్డి, దిలీప్ రెడ్డి,మాతంగి గోవర్ధన్,కట్ట అర్జున్ రెడ్డి,కట్టపోలోజు శ్రీను, దామెర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**చండూర్, మేజర్ న్యూస్ః** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 20 మంది లబ్దిదారులకు 6,29,500 వచ్చిన చెక్కులను లబ్ధిరులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకోజి బ్రహ్మం కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, పన్నాల లింగయ్య, ఇరిగి వెంకటేశం, దోతి చంద్రశేఖర్ యాదవ్. బొమ్మగోని కిరణ్ పాల్గొన్నారు.

## జీపీకి కుర్చీలు ఫ్యాన్లు అందజేత



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామ పంచాయతీకి కనకదుర్గమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బత్తిని వెంకన్న, యరగాని మట్టపల్లిలు 20 కుర్చీలు, రెండు ఫ్యాన్లు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యరగాని రాధ నాగరాజు , ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, వార్డ్ మెంబర్లు దాతలను శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యరగాని బిక్షం, పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రతే లక్ష్యం



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** గ్రామ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రశాంతపురి తండా సర్పంచ్ కేతావత్. శ్రీనివాస్ సూచించారు. ఈరోజు గ్రామపంచాయతీ లోని డోజర్ సాయంతో ప్రతి గల్లీలో గ్రామంలో శుభ్రంగా చేయించారు.. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని ,గ్రామ అభివృద్ధిలో అందరూ సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఉపసర్పంచ్ జ్యోతి రవి ,వార్డు నెంబర్లు బాల్ సింగ్ ,సంతోష్ ,లచ్చిరాం ,లక్ష్మి నరసింహ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ




నూతనకల్,మేజర్ న్యూస్ఃగ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని సమత పారా మెడికల్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ ఆధ్వర్యంలో పెండెం ద్యుతి జన్మదినం సందర్భంగా గ్రామ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అనంతరం ఇటీవల గెలుపొందిన నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, పెదనెమిల సర్పంచ్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి లను లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతనకల్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎం జె కె పెండెం చంద్రశేఖర్,బందు కృష్ణయ్య, నాగం సుధీర్ రెడ్డి,బయ్య రవీందర్,మిరియాల సుధాకర్, యామా రామ్మూర్తి, ఫణికుమార్, డాక్టర్ నాగుల్ మీరా,సాబాది వెంకటరెడ్డి,ఏలేటి నారా యణరెడ్డి, కోన గంగరాజు,యాకూబ్ అలీ, దీకొండ వీరన్న,విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బాషనపల్లి మల్లయ్య,ఆలగడప సత్యనారాయణ, ఎండి ఇమామ్ అలి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం అభినందనీయం




**మునుగోడు,మేజర్ న్యూస్:** ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం అభినందనీయం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం మండ లంలోని కోతు లారం గ్రామంలో కోతులారం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరం, రక్తదాన శిబిరా లను కొత్తపేట ఓజోన్ హాస్పిటల్స్, నేత్రాలయ కంటి హాస్పిటల్స్, డాక్టర్ పివి నరసింహారావు బ్లడ్ డొనేషన్ చారిటబుల్ట్రస్ట్ భాగస్వామ్యతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలు, మధ్యతరగతి ప్రజలు వైద్య సేవల కోసం ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తించి, కోతులారం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్ష. తరచుగా ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామంలో నిర్వహించాలని కోరారు. ఆరోగ్యమే మహాభా గ్యం అని, ముందస్తు వైద్య పరీక్షలతో అనేక వ్యాధులను నివారించ వచ్చని తెలిపారు.సాధారణ వైద్య శిబిరంలో రక్తపోటు, షుగర్, జ్వరం, ఇతర సాధారణ రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, చూపు లోపాల నిర్ధారణ చేసి, అవసరమైన వారికి కంటి అద్దాల సూచనలు, శస్త్రచికిత్స అవసర మైన వారికి ప్రత్యేక ఆసుపత్రులకు రిఫర్ చేశారు. రక్తదాన శిబిరంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవలో భాగస్వామ ంలయ్యారు. రక్తదానం మహాదానం అని, ప్రతి ఆరోగ్య వంతుడు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరాలకు కోతు లారం గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు. కంటి పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ, అవసరమైన వారికి తదుపరి చికిత్సపై వైద్యులు సూచ నలు అందించారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్,గ్రామ సర్పంచ్ జాల జంగయ్య యాదవ్,ఉపసర్పంచ్ గుల్లి శంకర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కందుల జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గుజ్జ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు కమ టాల ప్రశాంత్ కుమార్, బంగారు చంద్రశేఖర్, కోశాధికారి కందుల రవికుమార్, సంయుక్త కార్యదర్శిలు జాల శ్రీనివాస్ యాదవ్ కందుల స్వామి కార్యవర్గ సభ్యులు జాజుల రాంప్రసాద్ గుజ్జ ప్రవీణ్ కందుల లింగస్వామి జాజుల ప్రవీణ్ కుమార్ కందుల అరుణ్ కుమార్ వైద్యులు డాక్టర్ చైతన్య డాక్టర్ అనిల్ డాక్టర్ రాజు వాలంటీర్లు జాల వెంకటేష్ జాల బజ్జి ప్రసాద్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ వట్టికోటి వెంకటేష్, జాజుల భాస్కర్ గౌడ్ ,కందుల లింగ స్వామి,గురిజ నరసింహా, లోకేష్ యాదవ్, లక్ష్మణరావు గ్రామ పెద్దలు పాల్గొని తదితరులు పాల్గొన్నారు.

## దాదె వసంత మృతికి సంతాపం



**చిట్యాల,మేజర్ న్యూస్:** శివనేనిగూడెం మాజీ సర్పంచ్ దాదె వెంకట్ రెడ్డి సతీమణి వసంత అనారోగ్యం కారణంగా మరణించడం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శనివారం హైదరాబాద్ లో చనిపోయిన వసంత అంత్యక్రియలు ఆది వారం నాడు శివనేనిగూడెం లో జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం మండల బృందం తో కలిసి వెళ్ళి వసంత మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.వసంత భర్త వెంకట్ రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, ఐతరాజు యాదయ్య, పాలమాకుల అర్జున్, చొప్పరి లింగయ్య, శ్రీను, సంధ్యారాణి, బొబ్బిలి వెంకట్ రెడ్డి, లింగయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యం



**మునుగోడు,మేజర్ న్యూస్:** పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యంతో దశలవారీగా అన్ని కాలనీల్లో కార్యక్రమాలు చేపడతానని ఎలగల గూడెం గ్రామ సర్పంచ్ తీర్పారి నాగమణి ఆంజనేయులు అన్నారు.ఆదివారం మండలంలోని ఏలగల గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మదనపురం కాలనీలో గత 2,3 ఏళ్లుగా కాలనీ రోడ్ల వెంట విస్తరించి పెరిగిన పిచ్చి మొక్కలు, అలాగే సీసీ రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారంను డోజర్ సహాయంతో పూర్తిస్థాయిలో తొలగిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో రాకపోకలకు ఆటంకంగా మారిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు, పారిశుద్ధ్య లోపాల వల్ల ఏర్పడుతున్న దుర్వాసన, దోమల సమస్యలను నివారించేందుకు ఈ చర్యలు చేపట్టమన్నారు. ప్రజలు కూడా చెత్తను రోడ్లపై వేయకుండా సహకరించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.దీంతో మదనపురం కాలనీ పరిసరాలు శుభ్రంగా మారడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద కుటుంబాలకు ఆదుకుంటా



**మునుగోడు,మేజర్ న్యూస్:** నిరుపేద కుటుంబాలకు ఏకష్టం వచ్చినా తన శక్తి మేరకు ఆదుకుంటానని మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామ సర్పంచ్ రావుల స్వప్న రమేష్ అన్నారు. గ్రామానికి చెందిన వరికుప్పల ఎల్లమ్మ ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ రావుల స్వప్న రమేష్ దశదిన కర్మ, కుటుంబ అవసరాల నిమిత్తం శనివారం రాత్రి తన సొంత ఖర్చులతో 50 కిలోల బియ్యాన్ని స్థానిక నాయకుల ద్వారా సదరు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు ఎల్లవేళల అందేలా చూస్తా అని హామీ ఇచ్చారు.ఆపద సమయంలో స్పందించి మానవత్వాన్ని చాటుకున్న సర్పంచ్ రావుల స్వప్న రమేష్ ని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు సన్మానం



**ఆలేరు,మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శారాజీపేట గ్రామంలో స్పందన పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ కంతి మధు,ఉపసర్పంచ్ దూడల శ్రీధర్,పంచాయతీ కార్యదర్శి స్వప్నలకు ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఖుర్షీద్ పాషా,ప్రధాన కార్యదర్శి పంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మంత్రి దేవేందర్, దయ్యాల తులసిదాస్, డా. లక్ష్మయ్య, పెండ్యాల వెంకటేష్,కూరాకుల రాములు,చింతల రామకృష్ణ,నల్లగొని వెంకటేష్,భద్రయ్య, బచ్చ మల్లయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములు తక్షణమే పరిష్కరించాలి



**మునగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు ఆదివారం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను విడుదల చేశారు. జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు, కోల ఆంజనేయులు మాటా ్లడుతూ 2026 సంవత్సరంలో జిల్లాలోని నిర్మాణ రంగ కార్మికుల కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్మిక వ్యతిరేక విధానాల కార ణంగా జిల్లాలో అనేక పెండింగ్ క్లైములు సమస్యల పరిష్కారానికి నోచుకోకుం డా పేరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి అల్లి నాగరాజు, చిలువేరు రాంబాబు, అనపర్తి రాంబాబు, బాల ఉపేందర్, మునుకుంట నాగయ్య, కోట సైదిరెడ్డి, కోల చంద్రావుతో పాటు మహిళా కార్మికులు కోల స్రవంతి, బెల్లి మణమ్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిపై అసత్య ప్రచారాలు మానుకోవాలి



**నాగారం, మేజర్న్యూస్:**తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ కొరకు పదవి త్యాగంచేసిన మహెూన్నతవ్యక్తి, ఎన్ఎస్యూ ఐ, యువజన కాంగ్రెస్ స్థాయి నుండి మొద లుకొని1999 లో మొదటిసారిగా కమ్యూనిస్ట్ కోట ప్రధాన కేంద్రం అయిన నల్లగొండ నుండి ఎదురులేని వ్యక్తి గా 5 సార్లు ఎమ్మెల్యేగా, భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా 1 సారి ఎన్నికైన వ్యక్తి అని,తెలంగాణ కాంగ్రెస్ లో క్రియాశీలక, నమ్మకంతో రాజకీయంగా ఎదుగుతున్న అత్యంత ప్రధాన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎదుగుదలను ఓర్వలేక వారి పై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన, గౌరవ ప్రధమైన మహిళా ఐఏఎస్ ల పై కూడ అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరిస్తు న్నాం అని లేని యెడల మంత్రి అభిమానుల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**చింతలపాలెం, మేజర్ న్యూస్ :** చింతలపాలెం మండల కేంద్రంలో ఈగల్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ను ఎస్సై సందీప్ రెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, పిక్లనాయక్ తాండ సర్పంచ్ లకావత్ సైదులు, యరబోలు నాని, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని, ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో క్రీడాభి మానులు, యువకులు, గ్రామ పెద్దలు, ఈగల్స్ టీం నిర్వాహకులుపాల్గొన్నారు.

# హుజూర్నగర్ నియోజకవర్గంలో పోలీస్ రాజ్యమేలుతోంది

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్లలో మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ నాయకుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి హాజరయ్యారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ..మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి గ్రామపంచాయతీ ఓటమితో భయం పట్టుకుంది.బిఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెడుతూ బిఆర్ఎస్ పార్టీని ఇంకా బలంగా చేస్తున్నారు. ఈసారి ఒక్కరిపై కేసు పెడితే బిఆర్ఎస్ పార్టీ మొత్తం కూడా స్టేషన్ ముందే ఉంటుందఅబశ్రీశ్రీన్నారు. నేరేడుచర్ల, హుజూర్నగర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తెలంగాణ వేయకపోతే ఆంధ్ర అన్నారు. ఇలా ప్రాంతాల మధ్య కూడా పంచాయతీలు పెడుతూ రాజకీయం చేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీనే ప్రజల శత్రువు అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే కఅబశ్రీశ్రీనిపిస్తుందన్నారు. ప్రస్తుతం అరాచకాలు కనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్‌ను ఓడించండి.. అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీనే గెలిపించండన్నారు. ఇదే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ చేస్తున్న నినాదం అన్నారు. అన్ని వర్గాల ప్రజలని కాంగ్రెస్‌పార్టీ మోసం చేసిందన్నారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్‌పార్టీ చేసిన మోసాన్ని వివరిస్తే చాలు వారే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తాంన్నారు. అడుగడుగునాహుజూర్నగర్ నియోజకవర్గంలో పోలీసుల రాజ్యం నడుస్తోందన్నారు. మంత్రి



ఉత్తంకుమార్ రెడ్డి ప్రజలని ఓటర్ల కంటే ఎక్కువగా పోలీసులుగా నమ్ముకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాంన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి,మాజీ జెడ్పిటిసి వైస్ చైర్మన్ వెంకట్ నారాయణ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపోద్ది శ్రీనివాస్ గౌడ్, దొండపాటి అప్పిరెడ్డి అర బండి సురేష్ బాబు నా గండ్ల శ్రీధర్ చెన్నబోయిన సైదులు ఇంజమూరి రాములు రాపోల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**చింతపల్లి మేజర్ న్యూస్:** సూర్య నూతన సంవత్సరం క్యాలెండర్ ను రోటిగడ్డ తండా సర్పంచ్ నేనావత్. రాజు ,మాజీ ఎంపీటీసీ పొగాకు. శ్రీశైలం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పత్రికల పాత్ర ముఖ్యమైందని,ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వాల దృష్టికి,అధికారుల దృష్టికి తీసుకురావడంలో పత్రికలపాత్ర గణనీయమన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సూర్యదినపత్రిక సబ్బండా వర్గాల సమస్యలపై స్పందిస్తూ ప్రజాఉద్యమాలను, ప్రభుత్వం దృష్టికి అధికారులకు తెలిసే విధంగా కథనాలు ప్రచురీస్తుందన్నారు. కల్పిత కథనాలకు చోటు లేకుండా వాస్తవాలతో వార్తలు రాయడంలో నేటి దినపత్రిక సూర్య పత్రిక యాజమాన్యం రిపోర్టర్ లు ముందున్నారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పత్రికా సిబ్బందికి తెలుగు ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాం తి శుభాకాంక్షలుతెలియజేశారు. నేనావత్. రవి , నరేందర్ ,ఇస్సు, ఇస్లా వత్ .వెంకటేష్ , పందుల. జగదీష్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడే స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

చింతపల్లి, మేజర్ న్యూస్: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమం సాగర్ హైవే మాల్, వెంకటేశ్వర్ నగర్ మార్కెట్లో నిర్వహిస్తున్నారు. దీనికి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. భాజపా ఎంపీ రఘునందన్ రావు, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, గోడకండ్ల గ్రామ సర్పంచ్ కే.వెంకటయ్య తో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




## గ్రామాలలో క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** క్రీడలకు గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలని రోటిగడ్డ తండా సర్పంచ్ నేనావత్. రాజు అన్నారు. గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన విద్యార్థులు, యువకులు ఉన్నారని ఆయన అన్నారు. రోటిగడ్డ తండాలో క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ కార్యక్రమంలో గ్రామస్తులు నేనావత్. రవి. నరేందర్ , ఇస్సు, వెంకటేష్ , టోర్నమెంట్ సభ్యులు , గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా దాసరి బాలరాజ్ ఏకగ్రీవ ఎన్నిక



**అడ్డగూడూరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్, ముదిరాజు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్నల ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముదిరాజ్ మండల కమిటీ అధ్యక్షుడిగా దాసరి బాలరాజ్, ప్రధాన కార్యదర్శి నీరటి పరుశురాం, ఉపాధ్యక్షులు దాసరి బిక్షం, ముద్రబోయిన లక్ష్మయ్య, కార్యదర్శిగా దాసరి పులేందర్, కోశాధికారి ముద్ర బోయిన కృష్ణ, సభ్యులుగా బండారి స్వామీ, నారబోయిన భీమేష్, అరిగే నాగరాజు, దాసరి కృష్ణ, కేశ బోయిన వెంకన్న, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాదు విజయ్, చామ కూరి నారాయణ, పంగ వెంకటేష్, దాసరి బాలకృష్ణ, నారబో యిన శ్రీను, బండారి రమేష్, నీరటి రమేష్, సోమ నరసయ్య, దాసరి రవి, నారా బోయిన కుమార్, నారబోయిన సుధాకర్ , దాసరి అనిల్, పాల్గొన్నారు.

## క్రీడలు శరీర ధారుఢ్యతకు, మానసిక ఉల్లాసానికి దోహదం



**నూతనకల్,మేజర్ న్యూస్:** క్రీడలు శరీర దారుఢ్యతకు, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్సై నాగరాజు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని మిని స్టేడియంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూర్యాపేట, నల్లగొండ, మహబూబాబాద్,ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి క్రికెట్, క్యారం ఆటల పోటీలను సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నకిరేకంటి వెంకన్న,బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్,ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాదిరెడ్డి విజయేందర్ రెడ్డి, క్రాంతి రెడ్డి, వివేక్ రెడ్డి, విగ్నేశ్వర్, కళ్యాణ్, వేణు,ఉదయ్ రెడ్డి, మహేందర్, కిరణ్, పజివుల్లా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మన శంకర వరప్రసాద్ సినిమా పోస్టర్ ఆవిష్కరణ




హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్: అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామినాయుడు ఆదేశాల మేరకు స్థానిక మెగా అభిమానుల సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మనశశీకర వరప్రసాద్ సినిమా పోస్టర్ ఆవిష్కరణ చేశారు.మెగా అభిమాన సంఘాల నాయకులు సైదులు యాదవ్, హాసన్ మియా, శీలం నాగరాజు లు మాట్లాడుతూ ఈ నెల 12న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదల అవుతున్న మెగాస్టార్ చిరంజీవి మనశంకరవర ప్రసాద్ సినిమా ఘన విజయం సాధిస్తుందని,చిరంజీవి సినిమా సంక్రాంతికి విడుదల కావడం పండగను రెట్టింపు చేస్తుందని, సినిమా కోసం మెగా అభిమానులతో పాటు సినీ అభిమానులందరూ ఎదురు చూస్తున్నారని అన్నారు. సమావేశం అనంతరం మెగా అభిమానులు పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో మెగా అభిమానులు భాస్కర్,శివ,నాగరాజు, మహేష్, ఉదయ్ పవన్, చిరంజీవి,ఆకాష్, రాంబాబు, విజయ్, సత్యం,అల్లావుద్దిన్, అభిమానులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీనగర్, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది పొట్ట నరసింహ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు పీఆర్ ఫౌండేషన్ అధినేత పీవీ శ్యామ్ సుందర్ రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పొట్ట నవీన్ కుమార్,పొట్ట వెంకటేశ్వర్లు, వెంపటి సుదర్శన్,బరిగెల రవి కుమార్,పొట్ట భాస్కర్,పంజాల ప్రవీణ్ గౌడ్,రాజు,వెంకట్,రాజు కృష్ణ,ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

## వాసవి పరపతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు పట్టణంలో ఆదివారం వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్ పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు సంఘం సభ్యు లు సముద్రాల రవి, నీల రామన్న,బిల్దే సంతోష్,నాగబండి నాగేందర్,తోట ప్రశాంత్,మణికంత, ఎర్రం భాస్కర్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.